తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
15 అక్టోబర్ 2026

విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు

విధ్య క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి చేరుతారు : ఎస్పీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా రెడ్డి



కొండమల్లేపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని ఎస్పీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత తొలి ప్రధానమంత్రి, పిల్లల ప్రియమైన చాచా నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలో చిన్నారుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతా రెడ్డి మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు అని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. చాచా నెహ్రూ పిల్లల పట్ల చూపిన ప్రేమను ఆయన ఆశయాలను గుర్తుచేశారు భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గొప్పదనం అంటేనే దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేయడం అని భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీతో కలిసి ఎన్నో ఏళ్లు జైలు జీవితం గడిపారని అయినా ఎక్కడా వెనకడుగు వేయలేదు. దేశం స్వతంత్రం అయ్యాక, ఒక కొత్త భారతదేశాన్ని నిర్మించాలని కలలు కన్నారు. నెహ్రూజీకి పిల్లలంటే ప్రాణం అని అందుకే పిల్లలందరూ ఆయన్ని ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారని పిల్లలను చూస్తే చాలు నెహ్రూ ముఖంలో చిరునవ్వు వచ్చేసేదని పిల్లలతో కలిసివారు ఆడేవారు మాట్లాడేవారు వారి అమాయకపు ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పేవారన్నారు. నేటి బాలలే రేపటి భారత పౌరులు అని ఆయన గట్టిగా నమ్మారు. పిల్లలను ప్రేమగా చూసుకోవడం, వారికి మంచి చదువు, మంచి ఆరోగ్యం ఇవ్వడం దేశ బాధ్యత అని చెప్పారు. దేశ భవిష్యత్తుపై నెహ్రూ అధిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని ప్రతి పిల్లాడికి చదువు అందాలని దేశంలో పెద్ద పెద్ద పాఠశాలలు, ఐఐటిలు, విశ్వవిద్యాలయాలు నిర్మించారు. సైన్స్ పై నమ్మకంతో సైన్స్, టెక్నాలజీతోనే దేశం ముందుకు వెళ్తుందని నమ్మారు. భారత ఐక్యత కోసం కులం, మతం, భాషతో సంబంధం లేకుండా పిల్లలందరూ ఒక్కటిగా భారతీయులుగా ఎదగాలని కోరుకున్నారని తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్లు పంచి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెంకన్న, సతీష్, విప్లవ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు పీఎస్ఆర్ ట్రస్ట్ అండ..
ఏడాది పాటు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ

రూ.40 వేల విలువైన కోర్సు ఉచితం.. హాస్టల్ తదితర ఖర్చులతో కలిపి దాదాపు రూ.లక్ష వరకు ప్రయోజనం

ఆర్సీ ఎగ్జామ్స్ (ఆర్సీ ఇన్స్టిట్యూట్) నుంచి సీనియర్ ఫ్యాకల్టీతో ఆన్లైన్ శిక్షణ

పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గొప్ప ముందడుగు

పీఎస్ఆర్ ట్రస్ట్‌కు అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్‌బాబు కృతజ్ఞతలు



అశ్వాపురం, నవంబర్ 14(జనంసాక్షి): ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలోని పీఎస్ఆర్ ట్రస్ట్ అందిస్తున్న ఏడాది పాటు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ నిరుద్యోగులకు గొప్ప వరంగా మారిందని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచి గుర్తింపు, ప్రజాదరణ పొందిన ఆర్సీ ఎగ్జామ్స్ (ఆర్సీ ఇన్స్టిట్యూట్) ద్వారా అత్యంత అనుభవజ్ఞులైన సీనియర్ ఫ్యాకల్టీతో ఈ శిక్షణ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, పీఎస్ఆర్ ట్రస్ట్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రమేష్‌బాబు మాట్లాడుతూ.. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు నాణ్యమైన శిక్షణ పొందాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితిని గుర్తించి, ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా ఏడాది పాటు ఉచితంగా శిక్షణ అందించేందుకు పీఎస్ఆర్ ట్రస్ట్ ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. సుమారు రూ.40 వేల విలువైన పోటీ పరీక్షల కోర్సును ఉచితంగా అందించడంతో పాటు, హాస్టల్ తదితర ఖర్చులను కలుపుకుంటే దాదాపు రూ.లక్ష వరకు ప్రయోజనం కలిగించే అవకాశాన్ని అభ్యర్థులకు కల్పించడం నిరుద్యోగ యువత పట్ల ట్రస్ట్‌కు ఉన్న నిబద్ధతను తెలియజేస్తోందన్నారు. ఆర్సీ ఎగ్జామ్స్ (ఆర్సీ ఇన్స్టిట్యూట్)కు చెందిన అనుభవజ్ఞులైన సీనియర్ ఫ్యాకల్టీ ద్వారా ఆన్లైన్ విధానంలో శిక్షణ అందించడం, అభ్యర్థులు తమ మొబైల్ ఫోన్లలోనే ఏడాది పాటు కోర్సును వినియోగించుకునే అవకాశం కల్పించడం మరింత ప్రయోజనకరమని తెలిపారు.



విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి
సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

పి.ఏ.పల్లి,నవంబర్ 14(జనంసాక్షి): బాలల దినోత్సవం,ప్రత్యేక గ్రామసభ కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలల సభను ఎంతో ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని,పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. విద్యార్థులు తమ పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను,అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సభ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన గుడిపల్లి మండల విద్యాధికారి సముద్రాల శ్రీనయ్య మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే బాలల సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి కృషి చేయడంలో ఇలాంటి బాలల సభలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఖమ్మం, (జనంసాక్షి) : స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ ఖమ్మంలో బాలల దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ, జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమ అని, అందుకే ఆయనను చిన్నారులంతా ప్రేమగా చాచా నెహ్రూ అని పేలిచేవారని అన్నారు. పిల్లలే దేశానికి నిజమైన సంపద, భవిష్యత్తు అని, వారి విద్య, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసమే భారతదేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని నెహ్రూ నమ్మేవారని, సత్యం, శాంతి, కఠోర శ్రమ అనే ఆయన ఆశయాలను విద్యార్థులు అనుసరించాలని సూచించారు. నాణ్యమైన విద్య , సమ గ్ర వికాసానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, బాలల దినోత్సవం అనేది కేవలం వేడుక మా త్రమే కాదు, పిల్లల కలలను, అవసరాలను అర్థం చేసుకునే బాధ్యత అని అన్నారు.



ప్రతి చిన్నారి ప్రత్యేకమని, ప్రతి ఒక్కరిలో ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి సృజనాత్మకతను ప్రోత్సహించి పెంపొందించాలని తెలిపారు. విలువలతో కూడిన విద్య, సాంస్కృతిక కార్య క్రమాలతోనే పిల్లల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చిన్నారులు డాక్టర్లు, ఆర్మీ సైనికులు, ఉపాధ్యాయులు, జాతీయ నాయకుల వేషధారణలో రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్న విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరం

ఖమ్మం (జనం సాక్షి): ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. నగరంలోని వీడియోస్ కాలనీలో గల రెడ్ క్రాస్ భవనంలో సంస్థ చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యుల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో భాగంగా రోగులకు ఉచిత డయాబెటిస్ వైద్య పరీక్షలు, వైద్య సంప్రదింపులు, ల్యాబ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే కంటి ఆరోగ్యంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ కస్తాల సత్యనారాయణ, కోశాధికారి యార్లగడ్డ రాఘవ, డాక్టర్ షేక్ ఏడుకొండలు, డీఎంఓ సాత్విక్, డాక్టర్ బొలికొండ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, అరుణ్ కుమార్, పావని, ప్రవీణ్, గజ్జల శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

జార్ఖండ్ వాసి మృతదేహానికి అంత్యక్రియలు

ఆపదలో ఆదుకున్న అన్నం సేవా సంస్థ..
అభినందించిన రైల్వే పోలీసులు



ఖమ్మం, నవంబర్ 14 (జనంసాక్షి): రైలు ప్రమాదంలో మృతి చెందిన ఓ నిరుపేద వలస కార్మికుడి మృతదేహానికి అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 11వ తేదీన మధిర జీఆర్పీ పోలీస్ పరిధిలోని మధిర – తొండల గోపవరం గ్రామాల మధ్య రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి సుమారు 50 ఏళ్ల వ్యక్తి మృతి చెందారు. సమాచారం అందుకున్న మధిర జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని, మృతుడి వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడిని జార్ఖండ్ రాష్ట్రం, జామ్తాడా జిల్లా, మణిహరి గ్రామానికి చెందిన ఉజ్జల్ బండారిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న ఆయన భార్య కల్పనా బండారి, కుమారుడు కాలీ చరణ్ బండారి శనివారం ఖమ్మం చేరుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తమ స్వస్థలమైన జార్ఖండ్‌కు తీసుకెళ్లే ఆర్థిక స్థోమత లేక, ఇక్కడే అంత్యక్రియలు నిర్వహించే పరిస్థితి కూడా లేక ఆ పేద కుటుంబం కన్నీరుమున్నీరైంది. వారి దీనస్థితిని గమనించిన రైల్వే పోలీసులు వెంటనే అన్నం ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన అన్నం ఫౌండేషన్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు ఖమ్మం మార్చురీ వద్దకు చేరుకున్నారు. పోలీసులు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని స్వీకరించి, నూతన వస్త్రాలతో అలంకరించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి శాస్త్రోక్తంగా దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, ఇతర కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఆపద సమయంలో అండగా నిలిచిన అన్నం ఫౌండేషన్ సేవలను మృతుడి కుటుంబ సభ్యులు, రైల్వే పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు.

ఏదులాపురంలో కాంగ్రెస్ వైపు కామ్రేడ్ల చూపు!

అభివృద్ధి కార్యక్రమాలతో ఇతర పార్టీల నాయకులు, యువత ఆకర్షణ
వామపక్షాల నుంచి కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు



ఖమ్మం రూరల్, నవంబర్ 14 (జనం సాక్షి): ఏదులాపురం మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఒకప్పుడు వామపక్షాలకు పట్టున్న ప్రాంతంలో ప్రస్తుతం కాంగ్రెస్ వైపు నాయకులు, కార్యకర్తలు మొగ్గుచూపుతున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండటం ఇతర పార్టీల నాయకులు, ముఖ్యంగా యువతను ఆకర్షిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. 32 వార్డులతో ఏర్పాటైన ఏదులాపురం మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 24 స్థానాలు గెలుచుకుని ఆధిపత్యం సాధించింది. సీపీఐ మూడు, సీపీఎం రెండు, బీఆర్ఎస్ రెండు స్థానాలు గెలుచుకోగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులను కాంగ్రెస్ దక్కించుకుంది. ఎన్నికల అనంతరం మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులపై ప్రభుత్వం, మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారిస్తున్నాయి. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సైతం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమన్వయం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతుండటం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు మిగిలిన కేడర్‌ను కాపాడుకునేందుకు వామపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయా? వామపక్షాలు తమ సంప్రదాయ రాజకీయ పునాదిని ఎలా నిలబెట్టుకుంటాయా? అన్నది ఆసక్తికరంగా మారింది.

నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు : కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి



కొండమల్లేపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి) : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం (చిల్డ్రన్స్ డే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఫర్హీన్ సుల్తానా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేకంగా సంస్కృతిక కార్యక్రమాల్లో అందరినీ ఆకట్టుకున్నారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు.



పాల్వంచ పట్టణంలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 14, (జనం సాక్షి): పాల్వంచ పట్టణ పరిధిలోని ఒడ్డుగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో చిల్డ్రన్స్ డే (బాలల దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మిర్యాల మాట్లాడుతూ.. అభం, శుభం తెలియని ఆ పసిమనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు చిన్నారులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జోన్ ఏ.జి.ఎం వీరన్న మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలనలో చీకటిలో పడ్డ దేశాన్ని తనదైన దక్షతతో ముందు చూపుతో పురోగతి దిశగా నడిపించారని, సమాజంలో మంచి చెడులను ఎలా గ్రహించాలి తదితర అంశాలను వివరించి నెహ్రూ గారి సేవలను కొనియాడారు. ప్రైమరీ ఇన్చార్జ్ మహమ్మద్ సిరాజ్ బేగం, అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

గుంతల రోడ్లతో ప్రజల అవస్థలు

పాలకులను నిలదీసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్



గుర్రంపోడు, నవంబర్ 14 (జనంసాక్షి) : గుర్రంపోడు మండలంలోని గ్రామీణ రహదారులు పూర్తిగా దెబ్బతిని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నా ప్రజాప్రతినిధులకు చలనం లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ఉంట్లపల్లి, వెంకటాపురం, సుల్తాన్‌పురం, పాశంవారిగూడెం, కాల్వపల్లి నుంచి గుమ్మడి వెళ్లే మార్గంతో పాటు ములకలపల్లి--పోచంపల్లి రోడ్డు, పిట్టలగూడెం నుంచి ఓట్టికోడు, కొప్పోలు నుంచి నడికూడా వరకు ఉన్న రహదారులు గుంతలమయంగా మారాయని తెలిపారు. ఈ రోడ్లపై కనీసం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఇంత దారుణంగా ఉన్నా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏం చేస్తున్నారని పీజీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ప్రజలు నిత్యం ప్రయాణించే రహదారుల అభివృద్ధిపై కనీస శ్రద్ధ చూపకపోవడం విచారకరమన్నారు. రోడ్లు నిర్మించడం చేతకాకపోతే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

చండూరులో ఘనంగా శ్రీ అయ్యప్ప విగ్రహ ఊరేగింపు

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న పట్టణ వీధులు..
ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



చండూరు, నవంబర్ 14 (జనంసాక్షి) : చండూరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం స్వామివారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామి విగ్రహాలను ప్రధాన వీధుల గుండా మేళతాళాలు, కేరళ వాయిద్య బృందాల నడుమ ఆలయ ప్రాంగణానికి తీసుకొచ్చారు. మహిళల కోలాటాలు, భజనలు, భక్తుల 'స్వామియే శరణం అయ్యప్ప' నామస్మరణతో పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ ర్యాలీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయ్యప్ప మాలాధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులతో కలిసి నడిచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోడి శ్రీనివాసులు, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, అయ్యప్ప మాలధారులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



నేటి బాలలే రేపటి పౌరులు

సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్
అంకిరెడ్డిగూడెంలో ఘనంగా బాలల దినోత్సవం

చౌటుప్పల్, నవంబర్ 14 (జనం సాక్షి) : నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ అన్నారు. బాలల దినోత్సవం (పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి) సందర్భంగా శనివారం మండలంలోని అంకిరెడ్డిగూడెం మైనార్టీ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక బాలల గ్రామసభకు సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారుచేసిన వంటకాలను రుచి చూసి, నెహ్రూ గీతాలకు వారు చేసిన నృత్య ప్రదర్శనలను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సంధ్య, పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండు గౌడ్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, దశరథ, నాయకులు పర్నే శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు నల్ల జయప్రద, సప్పిడి కల్పన, వీబీకే ముద్దం భారతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కొండమల్లేపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి): కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ కట్ట శిరీషా రెడ్డి,డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డిల ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూజీ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూజీ కి పిల్లలంటే అమితమైన ఇష్టం అని ఇండిపెన్డెన్స్ రాక ముందు బ్రిటిష్ పాలనలో దారుణమైన పరిస్థితులను ఎదుర్కొన్న భారతదేశాన్ని స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి దేశ ప్రధానిగా పురోగమనం వైపు నడిపించడంలో ఆయన చూపించిన దార్శనికత, ఆయన ఉదాత్త భావాలు ప్రతి ఒక్కరికీ మార్గనిర్దేశనం అని పిల్లల పట్ల ఆయనకు ఉన్న అమితమైన ఇష్టం కారణంగా దేశానికి ప్రధానిగా ఉన్నప్పటికీ ఎక్కడికి వెళ్ళినా పిల్లలను ఆప్యాయంగా పలకరించేవారని పిల్లలను దగ్గరకు తీసుకొని ఎంతో ఆప్యాయంగా ఉండే వారన్నారు దీంతో పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచేవారు ఆయనకు గులాబీ పువ్వులు అంటే ఎనలేని మక్కువ దీంతో ఆయనకు గులాబీ పువ్వులను ఇచ్చి మరీ పిల్లలు ఆయన చుట్టూ చేరేవారన్నారు. అనంతరం నెహ్రూజీ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు

విద్య క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి చేరుతారు

ఎస్పీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా రెడ్డి

కొండమల్లేపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి) : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని ఎస్పీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత తొలి ప్రధానమంత్రి, పిల్లల ప్రియమైన చాచా నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలో చిన్నారుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతా రెడ్డి మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు అని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. చాచా నెహ్రూ పిల్లల పట్ల చూపిన ప్రేమను ఆయన ఆశయాలను గుర్తుచేశారు భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గొప్పదనం అంటేనే దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేయడం అని భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీతో కలిసి ఎన్నో ఏళ్లు జైలు జీవితం గడిపారని అయినా ఎక్కడా వెనకడుగు వేయలేదు. దేశం స్వతంత్రం అయ్యాక, ఒక కొత్త భారతదేశాన్ని నిర్మించాలని కలలు కన్నారు. నెహ్రూజీకి పిల్లలంటే ప్రాణం అని అందుకే పిల్లలందరూ ఆయన్ని ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారని పిల్లలను చూస్తే చాలు నెహ్రూ ముఖంలో చిరునవ్వు వచ్చేసేదని పిల్లలతో కలిసివారు ఆడేవారు మాట్లాడేవారు వారి అమాయకపు ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పేవారన్నారు. నేటి బాలలే రేపటి భారత పౌరులు అని ఆయన గట్టిగా నమ్మారు. పిల్లలను ప్రేమగా చూసుకోవడం, వారికి మంచి చదువు, మంచి ఆరోగ్యం ఇవ్వడం దేశ బాధ్యత అని చెప్పారు. దేశ భవిష్యత్తుపై నెహ్రూ అధిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని ప్రతి పిల్లాడికి చదువు అందాలని దేశంలో పెద్ద పెద్ద పాఠశాలలు, ఐఐటిలు, విశ్వవిద్యాలయాలు నిర్మించారు. సైన్స్ పై నమ్మకంతో సైన్స్, టెక్నాలజీతోనే దేశం ముందుకు వెళ్తుందని నమ్మారు. భారత ఐక్యత కోసం కులం, మతం, భాషతో సంబంధం లేకుండా పిల్లలందరూ ఒక్కటిగా భారతీయులుగా ఎదగాలని కోరుకున్నారని తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్లు పంచి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెంకన్న, సతీష్, విప్లవ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం రూరల్, నవంబర్ 14(జనంసాక్షి) : వార్షిక తనిఖీలలో భాగంగా ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు, పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐలు ముష్కరాజు, మురళి, సాగర్, సంజీవ్, డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా దైద రవీందర్

చిట్యాల, నవంబర్ 14 (జనంసాక్షి) : చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జోగు లింగస్వామి మాతృమూర్తి జోగు దుర్గమ్మ ఇటీవల మృతి చెందడంతో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు సురేష్, ఉపసర్పంచ్ పామునుగుల్ల సునీత, బుచ్చి రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు చంద్రమౌళి, జంపాల వినయ్, ఏర్పుల విజయ్, అక్కెనపల్లి ఆనంద్, దొడ్డి ముత్తయ్య, నకరకంటి నరేష్, నక్క పెద్ద సైదులు, జోగు ఎల్లయ్య, జోగు నరసింహ, ఏర్పుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



మధిర, నవంబర్ 14 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో మధిర పట్టణంలోని ప్రతి కుటుంబం తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పథకం నమోదు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నారని ఆమె తెలిపారు.ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తూ దేశంలోనే ఈ విధానాన్ని అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి అకాల మరణం చెందితే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు.పట్టణంలోని ఈనెల 17, 18,తేదీల్లో ప్రతి వార్డులో వార్డు కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మున్సిపల్ అధికారులతో కలిసి వారు వారి వార్డుల్లో బాధ్యత తీసుకొని, టమకాలు వేయించి, విస్తృత ప్రచారం చేసి సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబాన్ని ఈ జీవిత బీమా పథకంలో చేర్చాలని కోరారు.మధిర పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సామినేని సుజాత శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా 47వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం క్రైమ్, నవంబర్14 (జనం సాక్షి): పట్టణంలోని నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో 47వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.కె. ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎఫ్ఎస్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఎంఈఓ శ్రీరామ్ మూర్తి హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్, హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల సమక్షంలో వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు. తొలుత గణపతి గీతంతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.కె. ప్రసాద్ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్యాసంస్థల పాత్రను వివరించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ విద్యార్థులతో పాటు పాఠశాలకు చెందిన బ్రైట్‌బ్లేజర్స్, క్రూసేడర్స్, వాయేజర్స్, వయనీర్స్ అనే నాలుగు హౌస్‌ల విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల కవాతును తిలకించిన ముఖ్య అతిథులు వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల క్రమశిక్షణ, సమన్వయం, ప్రదర్శనను అభినందించారు.

రామన్నగూడెంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి): భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, అంగన్వాడీ టీచర్లు పుష్పలత, విజయ, వార్డు సభ్యులు ముధావత్ తనేష్, స్రవంతి, తవిటి నాగరాజు, చైర్మన్ తవిటి మమత, ఏఎన్ఎం గిరిజ, ఆశా కార్యకర్తలు శైలజ, జయమ్మ, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిడ్జ్‌లో ఆనందోత్సవాలతో బాలల దినోత్సవం

పలు రకాల పోటీలలో సృజనాత్మకతను చాటిన చిన్నారులు



ఖమ్మం నవంబర్ 14, (జనంసాక్షి) : స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం జాతీయ బాలల దినోత్సవం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్యలు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పిల్లలలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి నిర్వహించిన ఈ పోటీలలో చిన్నారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటలు పోటీలు, చెస్ పోటీలలో తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చిన్నారులు పాల్గొని తమ ఆలోచనలకు పదును పెట్టారు. అనంతరం వివిధ పోటీలలో విజయం సాధించిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ నవంబర్ 14 బాలలందరికి గొప్ప పండుగ అని, విద్యార్థుల సృజనను వెలికి తీయడానికి బాలల దినోత్సవం దోహద పడుతుందని తెలిపారు. స్వతంత్ర్య భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, పిల్లలను గులాబీ పూలు లాగా భావించి వారి సున్నిత మనసులు వికసించేలా పిల్లల దినోత్సవం ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. మహనీయుల జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనపు సుకన్య ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి

టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు

పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి

జిల్లా కోశాధికారిగా గంగవరపు నరేందర్ ఏకగ్రీవ ఎన్నిక

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కనపర్తి వెంకటేశ్వర్లు, సూరంపల్లి రాంబాబు



ఖమ్మం, (జనంసాక్షి): ఉద్యోగుల సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యమని, గెజిటెడ్ అధికారుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం ఖమ్మంలోని టీజీవో భవన్‌లో ఆయన అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘంలో భాగస్వాములై ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతం, 2026 సభ్యత్వ నమోదు విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వివరించారు. సమావేశంలో రెండవ వేతన సవరణ సంఘం ప్రయోజనాలు, పెండింగ్ బిల్లులు, ఇతర ఆర్థిక ప్రయోజనాల విడుదలలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి, రాష్ట్ర స్థాయిలో వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. సాధారణ బదిలీలు, పదోన్నతులు, పదవీ విరమణల కారణంగా జిల్లా శాఖల్లో, కేంద్ర సంఘంలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడంపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో కేంద్ర సంఘం కార్యాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, 2027 సంవత్సరానికి సంబంధించిన డైరీలు, క్యాలెండర్ల రూపకల్పన, పంపిణీపై నిర్ణయాలు తీసుకున్నారు. సంఘం ఆశయాలు, నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రతి సభ్యుడు వ్యవహరించాలని, సంఘం సమగ్రతకు, ఐక్యతకు విరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తీర్మానించారు.

నూతన కార్యవర్గ ఎన్నిక

ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కనపర్తి వెంకటేశ్వర్లు, ఇప్పటి వరకు జిల్లా కోశాధికారిగా పనిచేసిన సూరంపల్లి రాంబాబులను సభ్యులు ఏకగ్రీవంగా ప్రతిపాదించగా, రాష్ట్ర ఈసీ సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా కోశాధికారిగా గంగవరపు నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా కొత్త రాజు (ఎక్సైజ్ ఇన్స్పెక్టర్), తెళ్లూరి శ్రీనివాసరావు (ఈవో, ఎస్సీ కార్పొరేషన్), గుగులోతు మోతిలాల్ (డీఈ, ఇరిగేషన్) ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా ఇంటూరి భాస్కర్ (ఏవో), తమ్మిశెట్టి శ్రీనివాస్ (జేఎల్), ఇంజమ్ కృష్ణార్జునరావు (జేఎల్), నాగులపాటి శంకర్ (డీఈవో), అల్లు విజయ్ (జూనియర్ లెక్చరర్), టి. భరత్ కుమార్ (డీఈ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్), శ్రీమతి జి. జ్యోతి (జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్) ఎంపికయ్యారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం. ఫిరంగి (డిప్యూటీ డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్), రామిశెట్టి శ్రీనివాస్ (ఏఈ, ఆర్ అండ్ బీ), శ్రీనివాసరావు (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్), పబ్లిసిటీ సెక్రటరీలుగా ఎన్. మాధవి (జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి), వి. వెంకటేశ్వర్లు (కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్), స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా అబ్దుల్ సమద్ (ఏఈఈ), జిల్లా ఈసీ మెంబర్‌గా కె. కరుణాకర్ (డిప్యూటీ తహసీల్దార్) ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



నేరడ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

చిట్యాల, నవంబర్ 14 (జనం సాక్షి): చిట్యాల మండలం నేరడ స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామసభలో భాగంగా బాలల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మిరియాల వెంకటేశం, గ్రామ కార్యదర్శి సీహెచ్ సరిత హాజరయ్యారు. విద్యార్థులు విభిన్న వేషధారణలు, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లం నాగరాజు, ఉపాధ్యాయులు పి. హేమలత, రంగ రామలింగయ్య, పోషం లింగస్వామి, వాలంటీర్ సుమలత, ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉమ్మడి జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో సత్తా చాటిన విజ్ఞాన్ విద్యార్థులు

కల్లూరు నవంబర్ 14(జనం సాక్షి) : ఉమ్మడి జిల్లా స్థాయి ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో 10 వ. తరగతి వరకు నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం క్విజ్ పోటీలలో కల్లూరు "విజ్ఞాన్ విద్యానికేతన్" విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల కరెస్పాండంట్ షేక్ ఇస్మాయిల్ తెలిపారు. ఉమ్మడి జిల్లాల నుండి 320 పాఠశాలలు నుండి 1040 మంది విద్యార్థులు ఈజ్ పోటీలలో పాల్గొనగా కల్లూరు"విజ్ఞాన్"పాఠశాలకు చెందిన ఎండి అబ్దుల్ నేజాద్, టి సిద్ధికసా బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తమ పాఠశాల యందు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తూ క్విజ్ ,క్రీడారంగం, తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించినారు.



ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు

ఖమ్మం (జనంసాక్షి) : నగరంలోని స్థానిక శ్రీనివాసనగర్‌లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ ఉమా కిషోర్ హాజరయ్యారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఉమా కిషోర్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకుని, చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పండిట్ నెహ్రూకు చిన్నారులంటే ఎంతో ప్రేమ అని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పీవీఆర్ మురళీ మోహన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి ఆలోచనలు, సత్ప్రవర్తనను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వక్తృత్వ, క్విజ్, పాటలు మరియు నృత్య పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకల్లో చిన్నారులు సాంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆలపించిన గేయాలు, ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రోత్సాహకాలు అందజేత

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 14 (జనంసాక్షి): నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీశారు. అదేవిధంగా గత ఏడాది ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలకు క్రీస్తు శేషులు రమాశంకర్ -స్మృతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తె సంధ్యారాణి విద్యార్థినులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదు పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



చేయూత మంజూరు పత్రాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే కనకయ్య

టేకులపల్లి, నవంబర్ 14(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ప్రతి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా ప్రజాపాలన ముందుకు సాగుతోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని చేయూత పింఛన్ల నూతనంగా మండలంలో 880 మంది లబ్ధిదారులకు మంజూరు కాగా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలతో పాటు నూతనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇంధిరా గాంధీ జయంతి రోజు ప్రతి కుటుంబానికి ఇంధిరమ్మ కుటుంబ భీమా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం, రైతు భరోసా, రైతు బుణమాఫీ, ఉచిత బస్సు, ఉచిత విధ్యుత్, చేయూత ఫించన్లు, కుటుంబ భీమా వంటి ఫధకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప పాలనకు నిదర్శన మని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిధారులందరికి



వితంతువు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, గీత, నేత కార్మికులు, తలేసేమియా వంటి వారికి నూతనంగా మంజూరు చేసిన చేయూత ఫించన్ ల మంజూరు పత్రాల పంపిణిలో భాగంగా టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా స్పెషల్ ఆఫీసర్ రవికుమార్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడిస్, డి ఆర్ డి ఏ విధ్యాచందన, ఎంపీడీవో కే శ్రీదేవి, తహసిల్దార్ లంకపల్లి వీరభద్రం, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్కీ శ్యామ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాదరావు పాల్గొన్నారు.



రేపు కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్

ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్దఎత్తున తరలి రండి

టియుడబ్ల్యూజే టీజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి పిలుపు

ఖమ్మం, నవంబర్ 14, (జనంసాక్షి) : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన జర్నలిస్టుల స్థలాల హామీని అమలు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలో శనివారం టియుడబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వాలు ఎన్ని మారిన కూడా జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వస్తాయని ఎదురుచూస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం ఈనెల 16న సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు, వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, మహిళా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు మూల జీవన్ రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు ఉత్కంఠం శ్రీను, కళ్యాణ్, మోహన్, సాయి, తిరుపతిరావు, యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎన్టీవీ సాయి,నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, కూరపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆర్.విద్యాసాగర్ రావు జయంతి వేడుకలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 14, (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగానికి విశేష సేవలందించిన, జాజిరెడ్డిగూడెం గ్రామ వాసి, స్వర్గీయ రామరాజు విద్యాసాగర్ రావు జన్మదినం సందర్భంగా శనివారం జాజిరెడ్డిగూడెం గ్రామంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి మాట్లాడుతూ జల సంఘ నిపుణులుగా తెలంగాణ రాష్ట్రానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్ , బిల్ కలెక్టర్ మాగి నాగయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు వల్లాల కాజా, నోముల స్వాతి, నరేష్, గోళ్ళ వేణుగోపాల్, తాడూరి నర్సమ్మ, సంఘ బంధం చైర్మన్ జేరుపోతుల రేణుక, రాంప్రసాద్, లక్ష్మమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు 'ఇందిరమ్మ' బీమా భరోసా



కామేపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి): పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని' ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని కామేపల్లి మండల ప్రత్యేక అధికారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో పథకం అమలుపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హుల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. 18 నుంచి 60 ఏళ్ల లోపు వయస్సు గల కుటుంబ పెద్దకు రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తామని, సహజ లేదా ప్రమాద మరణాలకు ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. లబ్ధిదారులపై పైసా భారం పడకుండా పూర్తి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డు, ఆధార్ ఆధారంగా కుటుంబాలను గుర్తించి, నామినీ వివరాలను తప్పుల్లేకుండా నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ధర్మసూద్ సోమలాల్, తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, ఎంపీవో వి.వి.ఎస్. శాస్త్రి, డీఆర్డీఏ ఏపీఎం ఎం. వెంకట రామారావు, సర్పంచులు, కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా నిర్మాణాలు ఉండాలి

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి

ఖమ్మం రూరల్,నవంబర్ 14:(జనం సాక్షి) : అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా నిర్మాణాలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో శనివారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నిర్దేశిత నాణ్యతా ప్రమాణాల మేరకు చేపట్టాలని, పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని కాంట్రాక్టర్లకు సూచించారు. నాణ్యత విషయంలో రాజీపడకుండా నిర్ణీత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి,మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్, కౌన్సిలర్లు పుల్చంద్ నాయక్, బానోతు ప్రసాద్, సోము వెంకటరెడ్డి, కడవ నవీన్, 27వ డివిజన్ అధ్యక్షుడు సూరజ్ కిరణ్, గణపారపు వీరన్న, వెంపటి రవి, వెంపటి సురేష్, రెబ్బాగొండ్ల గోపి, నారాయణ, వెలుగు సుధాకర్, వెంపటి వెంకన్న, వెంకటేశ్వర్లు, దేవయ్య చారి, అంబాల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక గ్రామసభ

బాలల దినోత్సవం సందర్భంగా ఉత్సాహంగా బాలల సభ నిర్వహణ



పి.ఏ.పల్లి,నవంబర్ 14(జనంసాక్షి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగడిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభలో భాగంగా బాలల సభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి గౌరవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు అని,ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య,మెరుగైన ఆరోగ్యం,పోషకాహారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పిల్లల హక్కులను కాపాడుతూ వారి సమగ్ర అభివృద్ధికి గ్రామస్థులు,ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. బాలల సభలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనగా,వారి అభిప్రాయాలు,సమస్యలు తెలుసుకునేందుకు ప్రాధాన్యతనిచ్చారు.బాలల సంక్షేమం,విద్యాభివృద్ధి,ఆరోగ్యం,పరిశుభ్రత వంటి అంశాలపై చర్చించారు.బాలలకు సమాజంలో తగిన ప్రాధాన్యత కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధన్సింగ్,ఫీల్డ్ అసిస్టెంట్ రామయ్య,ఉపాధ్యాయులు అనిల్ కుమార్,కాంగ్రెస్ నాయకులు నెల్సన్,గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14 జనంసాక్షి : తరగతి గదిలో నిత్యం పాఠాలు బోధించే ఉపాధ్యాయుల స్థానంలో విద్యార్థులే నిలిచి పాఠాలు చెప్పిన ఆసక్తికర దృశ్యాలు యూపీఎస్ పెంట్లం పాఠశాలలో ఆవిష్కృతమయ్యాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాలలో సందడి నింపింది.

ఆపదలో ఆపన్నహస్తం..యాసిన్‌కు ఘన సత్కారం

బేతుపల్లి చెరువులో జాలర్ల ప్రాణాలు కాపాడిన ఎస్ డిఆర్ఎఫ్ సిబ్బంది యాసిన్ ధైర్యసాహసాలు యువతకు ఆదర్శం



ఖమ్మం రూరల్, నవంబర్ 14:(జనం సాక్షి) : ఆపదలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యుడు షేక్ యాసిన్‌ను మున్సిపాలిటీ పాలకవర్గం శనివారం ఘనంగా సత్కరించింది. సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువులో ప్రమాదంలో చిక్కుకున్న జాలర్లను ధైర్యసాహసాలతో రక్షించడంలో యాసిన్ చూపిన తెగువ, సేవాభావానికి గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర ప్రసాద్, 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, 25వ వార్డు కౌన్సిలర్ కడవ నవీన్, 26వ వార్డు కౌన్సిలర్ దివ్యలు యాసిన్‌కు శాలువా కప్పి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రమాద సమయంలో ప్రాణాలకు తెగించి ఇతరుల ప్రాణాలను కాపాడటం సాధారణ విషయం కాదని, విధి నిర్వహణలో యాసిన్ ప్రదర్శించిన ధైర్యం, సమయస్ఫూర్తి, మానవత్వం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా దృక్పథం సమాజానికి ఎంతో అవసరమని, యాసిన్ చేసిన సాహసం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన వ్యక్తి ప్రాణరక్షకుడిగా నిలిచి ప్రశంసలు అందుకోవడం పట్టణ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పనిచేసే సిబ్బందిని సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. యాసిన్ సేవలను కొనియాడుతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

చౌక ధరల దుకాణాల ఆకస్మిక తనిఖీలు



ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ - 14(జనం సాక్షి) : జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. శనివారం పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి-1 జీసీసీ చౌక ధరల దుకాణం షాప్ నెంబర్ 2231016 ను పౌర సరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, తనిఖీల్లో భాగంగా రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే, దుకాణంలో ఏకంగా 67.42 క్వింటాళ్ల స్టాకు తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. తక్షణ చర్యగా దుకాణంలో మిగిలి ఉన్న 3.00 క్వింటాళ్ల నిల్వను స్వాధీనం చేసుకుని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమీప రేషన్ డీలర్‌కు అప్పగించామన్నారు. సదరు చౌక ధరల దుకాణ డీలర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత జీసీసీ మేనేజర్‌కు సిఫారసు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6-ఏ కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన సరుకులు పూర్తిస్థాయిలో అందేలా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్లందరికీ, రేషన్ కార్డుదారులకు ఇ-కేవైసీ ప్రక్రియ, మరణించిన యూనిట్ల తొలగింపుపై అత్యంత ప్రాధాన్యతతో కూడిన సూచనలు జారీ చేశారన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మొత్తం 13,37,262 రేషన్ యూనిట్లు ఉండగా, ఇప్పటివరకు 84.27% యూనిట్లకు మాత్రమే ఇ-కేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు, రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులందరూ ఇంకనూ ఇ-కేవైసీ చేయించుకోని యెడల, వెంటనే తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని కార్డుదారులకు సూచించారు. అలాగే రేషన్ డీలర్లు తమ పరిధిలోని ఇ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కార్డుదారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి సమాచారం అందించి త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. దీనితో పాటు రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే, అట్టి మరణించిన యూనిట్లను వెంటనే రేషన్ కార్డుల నుండి తొలగించవలసిందిగా తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియలన్నీ పూర్తి చేయడానికి రేషన్ కార్డుదారులందరూ సహకరించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి విజ్ఞప్తి చేశారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



రామన్నపేట, నవంబర్ 14 (జనంసాక్షి): మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుండి విద్యార్థులు ర్యాలీగా వెళ్లి స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి సురేష్, అకాడమీ డైరెక్టర్ జేవిఎన్ఎస్ మణి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సూర్యాపేట(జనంసాక్షి):జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జీఆర్ వివేకవాణి హైస్కూల్ లో శనివారం భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే అమితమైన ఇష్టమని, ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజు నాడు బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గుడిమళ్ల స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.



దళిత హక్కుల పోరాట సమితి వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

సూర్యాపేట(జనంసాక్షి):దళిత హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయ సాధన, సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి నిర్వహిస్తున్న 20వ వార్షికోత్సవాలను ఈ నెల 29,30వ తేదీలలో హైదరాబాదులో నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.ఏసురత్నం తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో దళిత హక్కుల పోరాట సమితి వార్షికోత్సవాల కరపత్రాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు.సమాజంలో నేటికీ కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలు కొనసాగడం ఆందోళనకరమన్నారు. దళితులు, బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు, వివక్షకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యమై సామాజిక న్యాయ ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కోరారు.ఈ నెల 29,30వ తేదీలలో నిర్వహించే 20వ వార్షికోత్సవాల్లో ప్రజాస్వామికవాదులు, యువత, విద్యార్థులు, కార్మికులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కందుకూరి యాదగిరి,సంఘం నాయకులు నెమ్మాది గురుస్వామి, ఉరుసు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు

సహకార రంగం అభివృద్ధికి సమష్టి కృషి చేయాలి : చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి



పి.ఏ.పల్లి,నవంబర్ 14(జనంసాక్షి): పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార సంఘం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం,గ్రామీణ ఆర్థిక అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రైతులకు సహకార సేవలను మరింత చేరువ చేయడంతో పాటు సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ సహకార సంఘం వారోత్సవాల జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు సీతారాం నాయక్,అచ్యుత్,నారాయణ, రమేష్,సంఘం సిబ్బంది భిక్షం,మహేష్,ఉదయ్, పంకేష్,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక విద్యా సంస్కరణలు

నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యా విధానాన్ని స్వాగతిస్తున్నాం

సిఎం నిర్ణయం పట్ల హర్షంవ్యక్తంచేసిన సేవ నాయక్



కొండపల్లేపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో నర్సరీ నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న విద్యా సంస్కరణలు విప్లవాత్మకమైనవని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, గుర్రపు తండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సేవ నాయక్ మాట్లాడుతూ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర విద్యారంగ రూపురేఖలను మార్చబోతున్నాయని కొనియాడారు. 12వ తరగతి వరకు నిరంతర విద్య, 10వ తరగతి తర్వాత నిలిచిపోతున్న చదువులకు స్పష్టి పలుకుతూ 12వ తరగతి వరకు నిరంతర విద్యా విధానాన్ని అమలు చేయాలనడం చారిత్రాత్మక నిర్ణయం. ముఖ్యంగా గిరిజన, దళిత, మైనారిటీ వర్గాల పిల్లలు బాలికల విద్యకు ఇది కొండంత అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణను విద్యాపరంగా దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు ఎన్ఎస్‌యూఐ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రామావత్ సేవ నాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలి

హుజూర్‌నగర్, నవంబర్ 14 (జనంసాక్షి): టీఎస్ యుటిఎఫ్ ఆరవ జిల్లా మహాసభలలో మాజీ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్‌లో టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఆరవ మహాసభలు జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభానికి ముందు ఉపాధ్యాయుల మహా ర్యాలీ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి టౌన్ హాల్ వరకు జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ తగ్గుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నమోదును పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, ప్రభుత్వం, సమాజం తీసుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో పట్టణాల్లో జనాభా పెరిగిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో కొత్త పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని సూచించారు. ఈ మధ్యకాలంలో బోధనకు రెండవ ప్రాధాన్యత ఇస్తూ, బోధనేతర పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంపడం, గూగుల్ షీట్లు నింపడం లాంటి అనేక సాంకేతిక అంశాలకే ఉపాధ్యాయులను పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాఠశాలల్లో బోధన కుంటుపడి విద్యార్థుల్లో నాణ్యత లోపిస్తుందన్నారు.




నెహ్రూ సేవలు చిరస్మరణీయం..
ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

గడియ గౌరారం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సందడి

చింతపల్లి, నవంబర్ 14(జనంసాక్షి) : చింతపల్లి మండలంగడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధికి నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పంచవర్ష ప్రణాళికలు, అలీన విధానం, ఐఐటీలు, ఎన్ఐటీల స్థాపనతో పాటు రైల్వే, విమానయాన రంగాల అభివృద్ధికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చారని, నీటిపారుదల ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారని గుర్తుచేశారు. పిల్లలంటే ఎంతో ఇష్టపడే చాచా నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఏడో తరగతి విద్యార్థులు జంక్‌ఫుడ్ అనర్థాలపై ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. బాలల దినోత్సవ ప్రాముఖ్యతపై విద్యార్థులు తరగతుల వారీగా ప్రసంగించారు. నృత్యాలు, అంత్యాక్షరి తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశం, ఉపాధ్యాయులు వాణికుమారి, భాగ్యలక్ష్మి, కృష్ణారెడ్డి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సుమలత, సువర్ణ, పద్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా అరెస్టు



నడిగూడెం (జనంసాక్షి) : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బీజేవైఎం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్‌ను నడిగూడెం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను నొక్కలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని విమర్శించారు.



విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేవైఎం నాయకులు

వలిగొండ, నవంబర్ 14 (జనం సాక్షి): తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగాల హామీని అమలు చేయాలని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎంవలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ అమలుకు నోచుకోలేదని, ఫీజు బకాయిలతో పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి, యువత సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైసోళ్ల మత్స్యగిరి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బుంగమట్ల మహేష్, మందుల నాగరాజు, కీర్తి వెంకటేశం, స్థానిక వార్డ్ నెంబర్ దంతూరి అరుణ్, ఎర్రబోలు జంగయ్య, నాగెల్లి పాండు, ఎదురుగట్ల వెంకటేశం, అవనగంటి శివ, బుంగమట్ల పెద్ద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ జయప్రదం చేయాలని..



నడిగూడెం (జనం సాక్షి) : ఆల్ ఇండియా కిసాన్ మహాసభ బహిరంగ సభ నల్లగొండలో ఈ నెల 15 తారీకు లక్ష మందితో జరుగుతుందని ఈ బహిరంగ సభ జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరిస్తున్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు ముసుకు వీరస్వామి, బొడ్డు వెంకటనారాయణ ,మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, బొడ్డులక్ష్మీకాంత్, కొండూరు యాలాద్రి, బొడ్డు మహేష్ జమ్మి ఎల్లయ్య, బెల్లంకొండ లింగస్వామి, కాసాలచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం

చౌటుప్పల్, నవంబర్ 14(జనం సాక్షి) : కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం, పెద్దలను గౌరవించడం వంటి మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించే లక్ష్యంతో త్రినిటీ విద్యాసంస్థలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాయి. స్థానిక వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వేడుకలో రెండవ తరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతయ్య, నానమ్మలకు భక్తిశ్రద్ధలతో పాదపూజ చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. భారత ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని ఇలా అర్థవంతంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను, తల్లిదండ్రులు మరియు పెద్దల విలువను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ పాటలలోని అంతరార్థాన్ని పిల్లలు తమ నిజ జీవితంలో అలవర్చుకోవాలని అతిథులు ఆకాంక్షించారు. త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిల్, 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి, నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు, తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలతో పాటు పాఠశాల సమన్వయకర్తలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించిన సీనియర్ సివిల్ జడ్జి కే. అనిత



దేవరకొండ, నవంబర్ 14 (జనం సాక్షి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకొండ మండలం పెంచికలపహాడ్ గ్రామంలోని తాటికల్ రోడ్డులో గల తెలంగాణ గిరిజన సంక్షేమ ప్రతిభా బాలికల కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ కే. అనిత మాట్లాడుతూ బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, వారి రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాల గురించి వివరించారు. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటిని ప్రోత్సహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అలాగే బాలికలు, చిన్నారులపై జరిగే లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు రూపొందించిన పోక్సో చట్టం గురించి వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. ఉమామహేశ్వర్, ఎస్ఐ సాలకమ్మ, కళాశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సరస్వతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జనంసాక్షి నవంబర్ (14) ఆత్మకూర్ (ఎం) : మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు రైటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడంతో పాటు నెహ్రూ జీవిత విశేషాలపై ఉపన్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యాలయ కరస్పాండెంట్, ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్ వారసులని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధగా అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ కోమిరిశెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, మహేశ్వరి, సంతోష, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగ, లక్ష్మీ, రేణుక, ఉపేంద్ర, లావణ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



సూర్యాపేట (జనంసాక్షి):జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయస్వామి వారి దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మహాద్రవ్యాభిషేకం నిర్వహించడంతోపాటు మల్లెలతో ప్రత్యేక అలంకరణ చేశారు.చలివిడి, పానకం, చిమ్మిలి, కట్టె పొంగలి నైవేద్యాలు సమర్పించి భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ కార్తీక శుద్ధ చవితి నాడు జరుపుకునే నాగుల చవితి పర్వదినాన సర్పరూపంలో ఉన్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆరాధనకు అత్యంత విశిష్టమైందని తెలిపారు. స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని నిష్టతో ఆరాధించడం వల్ల అనేక దోషాలు తొలగిపోవడంతో పాటు సంతాన భాగ్యం, ధైర్యం, జ్ఞానం కలుగుతాయని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య,ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, డాక్టర్ అనంతుల అనూష, రాజయ్య, వాసుదేవరావు, వెంకన్న, ప్రభాకర్, కృష్ణ, ఉపేందర్ రావు, సత్యంబాబు, తోట శ్యామ్ ప్రసాద్, శంకర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ సహకార వారోత్సవాలు

పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్

హుజూర్‌నగర్ నవంబర్ 14 (జనంసాక్షి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)లో శనివారం పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక రుణాలు కావలసిన రైతులు సంఘం ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం అయినందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందగలరని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి, ఇందిరాల లక్ష్మీ ,దేవరం మల్లేశ్వరి, జక్కుల మల్లమ్మ, కటారి శ్రీనివాస్, కందుల పద్మ, గోసుల శ్రీను, దుగ్గి బ్రహ్మం , మీసాల శ్యాంసుందర్, భూక్యా లచ్చిరాం నాయక్, రాయల వెంకటేశ్వర్లు, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జయ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకులు, దేవతామూర్తుల అవతారాలతో తయారై ఆకట్టుకున్నారు.పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, భరతమాత, తెలంగాణ తల్లి వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు

నాగార్జునలో ఘనంగా బాలల దినోత్సవ, కార్తీక వన భోజన మహోత్సవ వేడుకలు



నూతనకల్, నవంబర్ 14 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని నాగార్జున ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ లో బాలల దినోత్సవ, కార్తీక వన భోజన మహోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండిత్ జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం చిన్నారులచే వివిధ రాష్ట్రాలకు చెందిన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే దుస్తులను అలంకరింపజేసి ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు కార్తీక మాస ప్రత్యేకతను, ఉసిరి చెట్టుకు పూజ,వనభోజన మహోత్సవ ప్రత్యేకతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,సునీత, యాస్మిన్,శ్వేత,స్వప్న,సౌజన్య, కళ్యాణి, పావని, ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర కేజీబీవీలో అంబరాన్నంటిన బాలల దినోత్సవ వేడుకలు



పెద్దవూర, నవంబర్ 14 (జనంసాక్షి) : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) పెద్దవూర పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థినులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చాయి. ఈ ప్రత్యేక దినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో 'సెల్ఫ్ గవర్నమెంట్ డే' (స్వపరిపాలన దినోత్సవం)ను వినూత్న రీతిలో నిర్వహించారు. విద్యార్థినులే ఉపాధ్యాయులుగా, పాఠశాల సిబ్బందిగా బాధ్యతలు స్వీకరించి విధులను సమర్థవంతంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ వేడుకల ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి గారికి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు.

ఇంటర్మీడియట్ బోర్డు విలీన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ ఉచిత విద్య అమలు చేయాలి
టీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధంశెట్టి సాజన్



నల్లగొండ ప్రతినిధి,నవంబర్ 14,(జనం సాక్షి): ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధంశెట్టి సాజన్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ముందు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, కళాశాలల యాజమాన్యాలతో విస్తృతంగా చర్చించాలని సూచించారు.ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను రద్దు చేసి సీనియర్ సెకండరీ విధానాన్ని తీసుకురావాలన్న ప్రతిపాదనను తమ పార్టీ వ్యతిరేకిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే వేలాది జూనియర్ కళాశాలలు, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

40 శాతం డ్రాప్‌అవుట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి:

పదో తరగతి తర్వాత 40 శాతం మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్న ప్రభుత్వ వాదనపై స్పష్టత ఇవ్వాలని సాజన్ డిమాండ్ చేశారు. ఈ గణాంకాలను ఏ విద్యా సంవత్సరం ఆధారంగా తీసుకున్నారు? పాలిటెక్నిక్, ఐటీఐ, డిప్లొమా వంటి వృత్తి విద్యా కోర్సుల్లో చేరిన వారిని కూడా డ్రాప్‌అవుట్లుగా పరిగణిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లోనే మౌలిక సదుపాయాల కొరత ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ఇంటర్మీడియట్ విద్యను కూడా విలీనం చేస్తే విద్యార్థులకు అవసరమైన వసతులు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు.ఎంపిసి,బైపీసీ, సిఈసి,ఎంఈసి కోర్సులకు అవసరమైన అధ్యాపకులు, ప్రయోగశాలలు, ఇతర సదుపాయాలను ఎలా సమకూరుస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రయోజనం చేకూరే ప్రమాదం:

ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో మార్పుల వల్ల కార్పొరేట్ విద్యాసంస్థల ప్రాబల్యం మరింత పెరిగే ప్రమాదం ఉందని సాజన్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయకుండా వ్యవస్థాగత మార్పులు చేపడితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఐఐటీ,జెఇఇ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక బోధన కొనసాగించడంపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలని కోరారు.

కరువు నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్య అందించాలి:

రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లల పాఠశాల ఫీజులు చెల్లించలేని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాజన్ తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ ఉచిత విద్య అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజుల భారాన్ని ప్రభుత్వమే భరించేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్ విలీన ప్రతిపాదనను ప్రభుత్వం పునఃపరిశీలించాలని, విద్యారంగంలో తీసుకునే ప్రతి నిర్ణయంలో విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సిద్ధంశెట్టి సాజన్ కోరారు.

దూకుడు పెంచిన సీఐ సూర్య నాయక్

దాబాల్లో మద్యం సిట్టింగులకు చెక్

బీబీనగర్ లో మారిన పోలీసింగ్ తీరు

మద్యం సిట్టింగులపై సీఐ ఉక్కుపాదం

వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తో యువత అప్రమత్తం

హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



బీబీనగర్ (జనం సాక్షి): బీబీనగర్ మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సూర్య నాయక్ తొలి నెలలోనే తనదైన శైలిలో దూకుడు ప్రదర్శించారు. మండల కేంద్రం పరిధిలోని ప్రధాన రహదారి వెంట ఉన్న దాబాలలో చాలా కాలంగా యథేచ్ఛగా సాగుతున్న మద్యం సిట్టింగులపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలకు విరుద్ధంగా దాబాలలో మద్యం తాగేందుకు ప్రత్యేకంగా సిట్టింగులు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో సీఐ దాబాల నిర్వాహకులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై ఏ దాబాలోనూ మద్యం సిట్టింగులు నిర్వహించరాదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దీంతో ఒక్కసారిగా మండలంలోని దాబాలలో మద్యం సిట్టింగులు మూతపడ్డాయి. అలాగే మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ప్రయాణిస్తున్న వాహనదారులను కట్టడి చేసేందుకు సిఐ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. అనుమానిత వ్యక్తుల పట్ల మహిళలు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలి పోలీసింగ్ సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే వాటిపై పలు గ్రామాల్లో మహిళలకు సిఐ ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు. నూతన సీఐ తీసుకున్న నిర్ణయంతో మహిళలు, కుటుంబ సమేతంగా ప్రయాణించే వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దాబాల వద్ద మద్యం తాగి అసభ్యంగా ప్రవర్తించే వారితో ఇబ్బందులు పడేవారమని, ఇప్పుడు ప్రశాంత వాతావరణం నెలకొందని స్థానికులు అంటున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నూతన సీఐ నిర్ణయాలను పలువురు ప్రశంసిస్తున్నారు.

వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయండి

రైతులకు సబ్సిడీపై విత్తనాలు,డ్రిప్పులు, స్ప్రింక్లర్లు పంపిణీకి ప్రభుత్వం సిద్ధం

పి.ఏ.పల్లి,నవంబర్ 14(జనంసాక్షి) : ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,సూపర్ ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా మెట్ట ఆరుతడి పంటలు,కూరగాయల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్థాయి నుంచి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఆరుతడి పంటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు,వ్యవసాయ పరికరాలు అందించేందుకు సిద్ధంగా ఉందని పి.ఏ.పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పెసర,వేరుశనగ వంటి పంటలతో పాటు రైతులు కోరుకునే వివిధ రకాల ఆరుతడి పంటల విత్తనాలు, కూరగాయల విత్తనాలను సబ్సిడీపై అందించనున్నారు.అలాగే వ్యవసాయానికి అవసరమైన స్ప్రింక్లర్లు,డ్రిప్ పరికరాలు,భూమిలో వేసే పైపులను కూడా సబ్సిడీపై అందించే అవకాశం కల్పిస్తున్నారు. ఉదాహరణకు పది మంది రైతులు పెసర లేదా వేరుశనగ సాగు చేయడానికి ముందుకు వస్తే వారి పేర్లను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించడం ద్వారా సబ్సిడీ విత్తనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తి గల రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయాలని కోరారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ యాసంగిలో వరి సాగును తగ్గించి,నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు, కూరగాయల సాగు చేపట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.



ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

రామన్నపేట, నవంబర్ 14 (జనంసాక్షి): భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవంతో పాటు గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. రామన్నపేట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్, నాగార్జున, డాన్ బాస్కో, పల్లవి మోడల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. మండలంలోని కక్కిరేణి ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవంలో భాగంగా ప్రతేక బాలల గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ అధ్యక్షతన వహించారు. గ్రామాభివృద్ధిలో పిల్లల భాగస్వామ్యం, హక్కులు, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పిల్లలను ఎంతగానో ప్రేమించేవారని ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పి.ఏ.పల్లిలో పంప్‌హౌస్ గెస్ట్‌హౌస్ నిర్మాణానికి భూమిపూజ

అక్కంపల్లి ప్రాజెక్టులో భాగంగా నిర్మాణ పనులకు శ్రీకారం

పి.ఏ.పల్లి,నవంబర్ 14(జనంసాక్షి): పి.ఏ.పల్లి మండల కేంద్రంలో అక్కంపల్లి ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న పంప్‌హౌస్ గెస్ట్‌హౌస్ నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గెస్ట్‌హౌస్ నిర్మాణం పూర్తయితే ప్రాజెక్టు కార్యకలాపాలకు అవసరమైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి,మాజీ ఎంపీపీలు తేర సత్యనారాయణ రెడ్డి, వంగాల ప్రతాప్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కుక్కల గోవర్ధన్ రెడ్డి, పాండు నాయక్,ఇబ్రహీం,ముత్తయ్య,శంకర్,బొల్లు సత్యనారాయణ,దశ్ర ,తదితరులు,రైతులు పాల్గొన్నారు.





గ్రామీణ ప్రజల కు మెరుగైన వైద్య సేవలో పల్లె దవాఖినాలది కీలక పాత్ర



శాలిగౌరారం, నవంబర్ 14,(జనం సాక్షి) : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం లో పల్లె దావఖానలు కీలక పాత్ర పోషిస్తాయని మాధవరం కలాన్ సర్పంచ్ తోటకూరి పరశురాం అన్నారు. మండల పరిధిలో ని మాధవరం కలాన్ లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాల మేరకు శనివారం గ్రామీణ పల్లె దవాఖానాను మండల వైద్యాధికారి వెంకన్న తో కలిసి సర్పంచ్ తోటకూరి పరుశరాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీ ఎచ్ వో రవి,పాక్స్ చైర్మన్ తాళ్లూరి మురళి,మాజీ జడ్పీటీసీ సోముల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ రాజుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సోముల జనార్ధన్,గ్రామ కార్యదర్శి బండారి శివ,వేముల గోపీనాథ్,ఇందనూరు శ్రీను,సుల్తాన్ యల్లయ్య,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

వివిధ వేషధారణల్లో అలరించిన చిన్నారులు



శాలిగౌరారం, నవంబర్ 14 (జనం సాక్షి) : శాలిగౌరారం మండల వ్యాప్తంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రం లోని గీతాంజలి విద్యాలయం లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ముఖ్యం గా ప్రీ ప్రైమరి చిన్నారులు భారీ సంఖ్య లో హాజరై వివిధ రకాల వేషధారణల్లో మెరుస్తూ తమ ఆట,పాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్వర్ రావు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమ,అభిమానం ఉండేవని పేర్కొన్నారు.అయన చిన్నారుల పట్ల చూపించే ప్రేమభిమానాలకు గుర్తు గా నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవ వేడుకలు గా జరుపుకుంటున్నామని అన్నారు.విద్యార్థులందరూ క్రమశిక్షణ,పట్టుదలతో విద్యనభ్యసించాలని, జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ఉన్నత లక్ష్యాలను సాధించి,కన్న తల్లితండ్రులకు,పాఠశా ల కు,గురువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాలని సూచించారు... ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ప్రభంజన్,ఉపాధ్యాయులు,చిన్నారుల తల్లితండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామ నిర్మాణానికి శ్రీకారం



నడిగూడెం (జనంసాక్షి) : ఏక్లాష్‌ఖాన్‌పేట తండా గ్రామపంచాయతీలో బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, భద్రత, సంక్షేమంపై అవగాహన కల్పించేందుకు బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి మాట్లాడుతూ, బాలల సమగ్ర అభివృద్ధికి గ్రామపంచాయతీ, ప్రభుత్వ శాఖలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఏ ఒక్క బాలుడు కూడా విద్యకు దూరం కాకుండా చూడాలని, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన బాలబాలికలు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని కోరారు.